మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 257 | గురువారం | 02 - 04 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## శ్రీ స్వామిఅమ్మవార్లకు ధూపసమర్పణ



3లో..



# సెమీకండక్టర్ హబ్‌గా భారత్

- □ 2026 చివరికల్లా నాలుగు ప్లాంట్లు సిద్ధం!
- □ చిప్ తయారీ రంగంలో దేశీయ విప్లవం..
- □ సాన్వి సహా పలు ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన ప్లాంట్ల నిర్మాణం
- □ లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా భారీ పెట్టుబడులు

మన గళం డెస్క్ : ప్రపంచ సాంకేతిక యవనికపై భారతదేశం తన ముద్రను వేగంగా వేస్తోంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీకి అత్యంత కీలకమైన సెమీకండక్టర్ చిప్స్ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్' కింద చేపట్టిన ప్రాజెక్టులు వేగవంతం కావడంతో, 2026 సంవత్సరం చివరి నాటికి దేశంలో నాలుగు భారీ సెమీకండక్టర్ తయారీ ప్లాంట్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు చైనా, తైవాన్ వంటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న చిప్స్ ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ముద్రతో ప్రపంచ మార్కెట్లోకి విడుదల కావడం దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోయనుంది. ఈ పరిణామం స్మార్ట్‌ఫోన్లు, ఆటోమొబైల్స్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల ధరలు తగ్గడమే కాకుండా దేశ రక్షణ రంగానికి కూడా ఎంతో మేలు చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ భారీ ప్రాజెక్టులలో భాగంగా సాన్వి లో టాటా ఎలక్ట్రానిక్స్ మరియు తైవాన్‌కు చెందిన పీఎస్ఎంసీ భాగస్వామ్యంతో నిర్మిస్తున్న ప్లాంట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. సుమారు రూ. 91,000 కోట్ల పెట్టుబడితో చేపట్టిన ఈ ప్లాంట్ ద్వారా ప్రతి నెలా వేలాది చిప్స్ ఉత్పత్తి చేయనున్నారు. వీటితో పాటు గుజరాత్ మరియు అస్సాం రాష్ట్రాల్లో కూడా తైవాన్ మరియు జపాన్ దేశాలకు చెందిన ప్రముఖ కంపెనీల సహకారంతో అసెంబ్లీ మరియు టెస్టింగ్

2 లో..

## అమరావతికి చట్టబద్ధత

# సీఎం హర్షం

- □ లోక్‌సభలో బిల్లు ఆమోదం చారిత్రక ఘట్టం
- □ రైతుల త్యాగానికి లభించిన గౌరవమని వ్యాఖ్యలు
- □ విశ్వనగరంగా అమరావతి అభివృద్ధికి కట్టుబాటు



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం చేశారు. గతంలో నెలకొన్న అనిశ్చితి పరిస్థితులు ఇక పూర్తిగా తొలగిపోయాయని తెలిపారు. "గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రైతుల త్యాగానికి దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి.

2 లో..

# డిజిటల్ జనగణనకు శ్రీకారం



2 లో..

## అమరావతి బిల్లుపై లోక్‌సభలో చారిత్రక చర్చ

**- నారా లోకేష్ స్పందన - అమరావతి చరిత్రసంస్కృతి దేశానికి పరిచయం**



మన గళం, అమరావతి : అమరావతి చట్టబద్ధత బిల్లుపై పార్లమెంట్‌లో, ముఖ్యంగా లోక్‌సభలో జరిగిన చర్చపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్చను పూర్తిగా వీక్షించానని, అది ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రతి ఆంధ్రుడి హృదయాన్ని తాకిందని పేర్కొన్నారు. అమరావతి చరిత్ర, సంస్కృతి, భౌగోళిక ప్రాధాన్యం, భవిష్యత్ అవసరాలపై లోక్‌సభ సభ్యులు చేసిన విశ్లేషణాత్మక ప్రసంగాలు ఎంతో ప్రభావవంతంగా ఉన్నాయని నారా లోకేష్ తెలిపారు.

2 లో..

# మోదీ ఆధ్వర్యంలో సీసీఎస్ భేటీ

2 లో..



## అచ్చమ్మ అగ్రహారంలో పాఠశాల పర్యటన: ఎమ్మెల్యే పులివర్తి నాని



- ప్రభుత్వ పాఠశాల వసతులపై సమీక్ష
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే
- విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టి

తిరుపతి జిల్లా, మన గళం: పాకాల మండలం అచ్చమ్మ అగ్రహారం పంచాయతీలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి మోడల్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు.పాఠశాల

2 లో..

# అమరావతికి చట్టబద్ధత

- **లోక్‌సభలో కీలక బిల్లు ఆమోదం**
- **రెండు గంటల చర్చ అనంతరం ఆమోదం**
- **పలు పార్టీల మద్దతు వైసీపీ వాకౌట్**
- **రాజ్యసభ ఆమోదంతో చట్టంగా మారనున్న బిల్లు**







మన గళం, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ బుధవారం 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు2026'ను సభలో ప్రవేశపెట్టగా, చర్చ అనంతరం బిల్లు ఆమోదం పొందినట్లు ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లుపై లోక్‌సభలో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలికాయి. అయితే వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలోనే సభ నుంచి వాకౌట్ చేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. బిల్లులోని నిబంధనల ప్రకారం 2024 జూన్ 2 నుంచి ఈ సవరణ అమల్లోకి వచ్చేలా ప్రతిపాదించారు. ఈ చట్ట సవరణతో అమరావతికి ఏకైక రాజధానిగా చట్టపరమైన రక్షణ లభిస్తుంది. దీంతో గతంలో వచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనకు చట్టపరంగా ముగింపు పలికినట్టవుతుంది. సభలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, అమరావతి రైతుల త్యాగాలపై ఈ చట్టం నిర్మాణమైందని పేర్కొన్నారు. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజధానిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల

2 లో..

## అమరావతికి చట్టబద్ధత

# సీఎం హర్షం

అమరావతి ఇక అజేయం.. అజరామరం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అమరావతిని ప్రపంచపటంలో నిలిపేలా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఆధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరావతికి చట్టబద్ధత



పోరాటానికి ఇది న్యాయం జరిగిన రోజు అని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగానే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ నిర్ణయం కీలకమని ఆమె పేర్కొన్నారు. లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ బిల్లు రేపు రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం పొందితే రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనుంది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై నెలకొన్న అనిశ్చితికి పూర్తిస్థాయిలో తెరపడే అవకాశం ఉంది.

# మోదీ ఆధ్వర్యంలో సీసీఎస్ భేటీ

- దేశ భద్రత, ఇంధన పరిస్థితులపై కీలక చర్చలు
- చమురు సరఫరాఆర్థిక ప్రభావాలపై సమీక్ష
- వ్యూహాత్మక నిర్ణయాలకు రంగం సిద్ధం

న్యూఢిల్లీ, మన గళం:: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశ భద్రత, ఇంధన సరఫరా, ఆర్థిక స్థిరత్వంపై సమీక్షించేందుకు ప్రధానమంత్రి చీుతీవఅతీు వీశీఱ అధ్యక్షతన క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సీసీఎస్) కీలక భేటీ జరగనుంది. బుధవారం సాయంత్రం 7 గంటలకు ఢిల్లీలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో దేశంలో చమురు రవాణా, నిల్వలు, లభ్యత వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ జరగనుంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో ఏర్పడుతున్న మార్పులు దేశ ఆర్థిక వ్యవస్థపై చూపే ప్రభావాన్ని విశ్లేషించనున్నారు. ఇలాంటి పరిణామాలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

సీసీఎస్ దేశంలో అత్యున్నత భద్రతా వ్యవస్థగా గుర్తించబడుతుంది. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారు. అవసరాన్ని బట్టి వ్యవసాయం, రవాణా, వాణిజ్యం, రైల్వేలు, షిప్పింగ్, పెట్రోలియం, విద్యుత్, ఆహారం, ఎరువులు, వైమానిక రంగాలకు చెందిన మంత్రులు కూడా హాజరవుతారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇప్పటికే దేశంలో చమురు సరఫరాపై ఒత్తిడి పెరుగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరగడం వల్ల విమానయాన రంగం, రవాణా రంగాలపై ప్రభావం పడుతోంది. విమాన ఇంధన ధరలు భారీగా పెరగడం వల్ల విమానయాన సంస్థలకు అదనపు భారంగా మారుతోంది. అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తి, ఎరువుల తయారీ వంటి రంగాలపై కూడా ఇంధన సంక్షోభం ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం ఉండే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశ భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సీసీఎస్ భేటీ ద్వారా భవిష్యత్తు వ్యూహాలకు దిశానిర్దేశం చేసే కీలక నిర్ణయాలు వెలువడే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# సెమీకండక్టర్ హబ్‌గా భారత్

యూనిట్లు రూపుదిద్దుకుంటున్నాయి. కేవలం తయారీ మాత్రమే కాకుండా, ఈ ప్లాంట్లలో అత్యాధునిక డిజైన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తుండటం విశేషం. ఈ సమగ్ర వ్యవస్థ వల్ల భారతదేశం ప్రపంచ సెమీకండక్టర్ సరఫరా గొలుసులో ఒక నమ్మకమైన భాగస్వామిగా అవతరించబోతోంది. ఇది అంతర్జాతీయ టెక్ దిగ్గజాలను భారత్ వైపు ఆకర్షించేలా చేస్తోంది.

సెమీకండక్టర్ పరిశ్రమ విస్తరణతో దేశంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. ఒక్కో ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 20,000 నుండి 50,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. కేవలం ఇంజనీర్లు మరియు పరిశోధకులే కాకుండా, లాజిస్టిక్స్, కెమికల్ సప్లై మరియు మెయింటెనెన్స్ విభాగాల్లో వేలాది మంది యువతకు ఉపాధి దొరకనుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు విద్యాసంస్థల్లో సెమీకండక్టర్ స్పెషలైజేషన్ కోర్సులను ప్రవేశపెట్టింది. నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడం ద్వారా భారత్ ఈ రంగంలో అగ్రగామిగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే రెండు దశాబ్దాల పాటు ఈ రంగం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రధాన వనరుగా మారబోతోంది. దీనివల్ల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని టెక్ ప్రతిభకు ప్రపంచ వేదిక లభించనుంది. సెమీకండక్టర్ ప్లాంట్ల ఏర్పాటు కేవలం ఆర్థిక అంశమే కాకుండా వ్యూహాత్మక అంశంగా కూడా మారింది. ప్రపంచవ్యాప్తంగా చిప్స్ కొరత ఏర్పడినప్పుడు ఆటోమొబైల్ మరియు టెక్ రంగాలు కుదేలైన విషయాన్ని గమనించిన భారత్, భవిష్యత్తులో అటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రచించింది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే చిప్స్ ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్ మీటర్లు మరియు 5+ పరికరాలలో విస్తృతంగా ఉపయోగించబడతాయి. దీనివల్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా కావడమే కాకుండా, మన దేశం ఎగుమతిదారుగా మారే అవకాశం ఉంటుంది. టెక్నాలజీ రంగంలో చైనాకు ధీటైన ప్రత్యామ్నాయంగా భారత్ ఎదుగుతుండటంతో అమెరికా మరియు యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా మనతో ఒప్పందాలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇది గ్లోబల్ టెక్ పాలిటిక్స్‌లో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది.

2026 సంవత్సరం భారతదేశ టెక్నాలజీ చరిత్రలో ఒక స్వర్ణ యుగంగా మిగిలిపోనుంది.



నాలుగు ప్రధాన ప్లాంట్లు కార్యరూపం దాల్చడం ద్వారా సెమీకండక్టర్ హబ్‌గా భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగనుంది. కేవలం పెట్టుబడులే కాకుండా, ఆవిష్కరణలు మరియు పరిశోధనలకు ఈ ప్లాంట్లు నిలయంగా మారుతాయి. ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు పారదర్శకమైన విధానాలు ఈ విజయానికి వెన్నెముకగా నిలిచాయి. 'డిజైనర్ టెక్ గురు న్యూస్ సర్వీస్' విశ్లేషణ ప్రకారం, రాబోయే ఐదేళ్లలో ఐటీ రంగం తర్వాత సెమీకండక్టర్ రంగమే దేశ జీడీపీలో కీలక పాత్ర పోషించబోతోంది. ఈ విప్లవం సామాన్య పౌరుడికి చౌకైన ఎలక్ట్రానిక్ వస్తువులను అందించడమే కాకుండా, వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపబోతోంది. భారత్ అగ్రరాజ్యంగా ఎదిగే ప్రయాణంలో ఇది ఒక నిశ్శబ్ద అద్భుతం.

# అమరావతి బిల్లుపై లోక్‌సభలో చారిత్రక చర్చ

ఈ చర్చ దేశానికి అమరావతి యొక్క ప్రత్యేకతను మరోసారి గుర్తుచేసిందని చెప్పారు. ఒక ఆంధ్రుడిగా తనలో గర్వభావం ఉప్పొంగిందని, ఆ క్షణాలు తనకు మరచిపోలేని అనుభూతిని ఇచ్చాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం సహా దేశంలోని పలు రాజకీయ పార్టీలు అమరావతికి మద్దతుగా నిలవడం ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందని నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన విషయం కాదని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ వేదికగా అమరావతి గొప్పతనం చర్చకు రావడం చారిత్రక ఘట్టమని అన్నారు.

అయితే ఈ కీలక చర్చ సమయంలో వైసీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేయడాన్ని నారా లోకేష్ తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజల ఆశయాలను ప్రతిబింబించే ఇలాంటి ముఖ్యమైన చర్చలో పాల్గొనకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్టేనని ఆయన వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై కూడా నారా లోకేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అమరావతి అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని, ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణం ప్రజల సంకల్పంతో ముందుకు సాగుతోందని, అది ఎప్పటికీ నిలిచే రాజధానిగా అవతరిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అభివృద్ధి అమరావతితో




ముడిపడి ఉందని, రాష్ట్రం నిరంతరం పురోగమిస్తూనే ఉంటుందని నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతి శాశ్వత రాజధానిగా నిలిచి దేశంలో ప్రత్యేక గుర్తింపును పొందుతుందని, ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

# అచ్చమ్మ అగ్రహారంలో పాఠశాల పర్యటన: ఎమ్మెల్యే పులివర్తి నాని

ఆవరణలో ఉన్న వినాయక స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని వసతులు, పరికరాలపై సమగ్రంగా ఆరా తీశారు. ఇంకా అవసరమైన సౌకర్యాల గురించి హెడ్ మాస్టర్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రతి రోజూ అందిస్తున్న మెనూ, ఆహార నాణ్యతపై వివరాలు సేకరించారు. విద్యార్థులను నేరుగా ప్రశ్నించి ఉపాధ్యాయుల బోధన విధానం, పాఠశాల వాతావరణంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ద్వారా విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు.

# డిజిటల్ జనగణనకు శ్రీకారం

- రాష్ట్రపతి భవన్‌లో స్వీయ నమోదు కార్యక్రమం
- మొట్టమొదటిసారిగా డిజిటల్ విధానంలో జనగణన
- ఉన్నతాధికారుల సమక్షంలో ప్రక్రియ ప్రారంభం

న్యూఢిల్లీ, ఏమన గళం : దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన2027 కార్యక్రమానికి డిజిటల్ రూపంలో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో స్వీయ నమోదు ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన కుటుంబ వివరాలను డిజిటల్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేశారు. ఈ ప్రక్రియలో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, భారత జనగణన కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మొట్టమొదటిసారిగా దేశంలో జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతోంది. దీని ద్వారా ప్రజలు తమ వివరాలను సులభంగా, త్వరితగతిన నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ డిజిటల్ విధానం ద్వారా జనగణన ప్రక్రియ మరింత పారదర్శకంగా,



సమర్థవంతంగా నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. డేటా సేకరణ, నిర్వహణలో ఖచ్చితత్వం పెరుగుతుందని భావిస్తున్నారు.జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారంగా నిలుస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సరైన అంచనాలు వేయడానికి ఇది ఉపయోగపడుతుంది.డిజిటల్ జనగణన ద్వారా సమగ్ర సమాచారం సేకరించి దేశాభివృద్ధికి మార్గదర్శకంగా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు.

# గుండంచర్ల గ్రామంలో ఘనంగా పెన్షన్ పంపిణీ ...!

**– లబ్ధిదారులకు అందజేసిన... సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి**





మన గళం పెద్దారవీడు మండలం : గుండంచర్ల గ్రామంలో సామాజిక భద్రతా పథకాల కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి , పెద్దారవీడు సొసైటీ చైర్మన్ రాజేశ్వర రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ మొత్తాలను అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని సమయానికి నిర్వహిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు సహా అన్ని అర్హులైన లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పెన్షన్ పొందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పెన్షన్ పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, సమయానికి నగదు అందించడంపై సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఇండ్ల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం వికాసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. అలాగే గ్రామంలోని ఎస్సీ పాలెం చర్చి సెంటర్ వద్ద ప్రధాన పైపులైన్ నుంచి కుళాయి కనెక్షన్ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు సొసైటీ చైర్మన్ రాజేశ్వర రెడ్డి, గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బత్తుల కృష్ణంరాజు, గ్రామ టిడిపి నాయకులు దారిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి, పుచ్చకాయల నాగయ్య, వీఆర్వో ఆదినారాయణ , గ్రామ సచివాలయ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం వికాసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. అలాగే గ్రామంలోని ఎస్సీ పాలెం చర్చి సెంటర్ వద్ద ప్రధాన పైపులైన్ నుంచి కుళాయి కనెక్షన్ కూడా ఏర్పాటు చేశారు.

# శ్రీ స్వామిఅమ్మవార్లకు ధూపసమర్పణ



మనగళం శ్రీశైలం : ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమి రోజు సాయంకాలాన స్వామిఅమ్మవార్లకు విశేషంగా ధూపాన్ని సమర్పించడం ( దవనోత్సవం) సంప్రదాయం.చైత్రపౌర్ణమి సందర్భంగా ఈ రోజు (01.04.2026) సాయంకాలం ఈ ధూపసమర్పణ జరిపించబడింది. ఈ కార్యక్రమములో సంప్రదాయాన్ని అనుసరించి ఆలయ రాజగోపురానికి ఎదురుగా అగ్నిప్రతిష్ఠాపన చేసి ఆజ్యం, దవనం, గుగ్గిలం ఆహుతిగా వేసి శ్రీస్వామిఅమ్మవార్లకు ధూపసమర్పణ చేయబడింది.ఈ సమర్పణలో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత శాస్త్రోక్తంగా అగ్నిప్రతిష్ఠాపనాది కార్యక్రమాలు జరిపి ధూపసమర్పణ జరిపించబడింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రతి సంవత్సరం ఈ ధూపసమర్పణలో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (01.04.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# పెద్దారవీడు వైసీపీ సర్పంచులకు ఎమ్మెల్యే తాటిపర్తి చేతులు మీదగా ఘన సన్మానం

**ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయండి.. వైసిపి మండల కన్వీనర్ పాలి రెడ్డి**

మన గళం పెద్దారవీడు : మండలంలోనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మండల వైసీపీ అధ్యక్షుడు పాలి రెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా చేపడుతున్నారు.ఈ సన్మాన కార్యక్రమం ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు ఎర్రగొండపాలెంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించబడుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని సర్పంచులను సన్మానించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, సోషల్ మీడియా సభ్యులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాలి రెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో సేవలందిస్తున్న సర్పంచుల కృషిని గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా వైసీపీ నాయకత్వం ముందుకు రావడం విశేషంగా చెప్పుకోవచ్చు.



# కోడుమూరులో బిజెపి ప్రశిక్షణ సమావేశం





మన గళం కోడుమూరు; కోడుమూరు మండల అధ్యక్షుడు మహేష్ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు సల్వాడి సురేంద్ర బుధవారం కోడుమూరు పట్టణంలోని శ్రీ తులజా భవాని కళ్యాణమండపంలో భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్ 2026 కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు వక్తలుగా వ్యవహరించారు ఇందులో ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర ఎస్సీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ మాజీ కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి మీసాల ప్రేమ్ కుమార్ రాయలసీమ ఓబిసి మోర్చా ఇన్చార్జ్ మురళి నాయుడు కర్నూలు జిల్లా కమిటీ కార్యదర్శి మాదాసి కురువ మద్దిలేటి కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి శంకర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు ఈ కార్యక్రమం మండలంలోని సీనియర్ నాయకులు కృష్ణ మాజీ మండల అధ్యక్షుడు షణ్ముఖం ఆచారి సల్వాడి సురేంద్ర మండల అధ్యక్షుడు మహేష్ నాయుడు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో మొదటగా మీసాల ప్రేమ్ కుమార్ గారు మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం లోని 4 మండలాలలో పార్టీ గత కొన్ని సంవత్సరాలుగా ఏ విధంగా అభివృద్ధి చెందిందో దానికీ కారణం కొన్ని సంవత్సరాలుగా గ్రామస్థాయిలో పార్టీని భుజాల మీద వేసుకొని నడిపిస్తున్నటువంటి సీనియర్ నాయకుల తోడ్పాటుతోనే పార్టీ అభివృద్ధి చెందిందని ఈ అభివృద్ధిలో నేను కూడా పాలుపంచుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని గర్వంగా తెలిపారు మున్ముందు కాలంలో పార్టీని రాబోయే తరాలకు గడపగడపకు పార్టీని చేర్చి కోడుమూరు నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు పార్టీ అభివృద్ధి చేయడానికి నేను ఎంతగానో కృషి చేస్తానని సమావేశం సందర్భంగా తెలిపారు మురళి నాయుడు మాట్లాడుతూ 1977 నుంచి జనసంగగా అవతరించి కాలక్రమేనా భారతీయ జనతా పార్టీగా అవతరించి ఇద్దరు సభ్యులతో రాజకీయం మొదలుపెట్టి ఇప్పుడు దేశాన్ని పరిపాలించే పెద్దశక్తిగా జనతా పార్టీ ఎన్నో సేవలను దేశానికి చేస్తుందని ప్రపంచ దేశాలలో మన దేశం గొప్ప శక్తిగా మారి ప్రపంచ దేశాలను సైతం శాసించగల శక్తిగా భారతదేశం మోడీ గారి పాలనలో ఎదిగిందని సభాముఖంగా తెలియజేశారు రాబోయే కాలంలో మన కోడుమూరు నియోజకవర్గంలో బాధ్యతలు జనతా పార్టీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని తెలిపారు అలాగే మాదాసి కురువ మద్దిలేటి మాట్లాడుతూ మోడీ గారి పాలనలో మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశంలో సంస్కృతి సాంప్రదాయాలు మన స్వదేశీ వస్తువులు మన స్వదేశీ నైపుణ్యాలు వీటన్నిటి గురించి మన గౌరవనీయులైన ప్రధానమంత్రి మోడీ గారు ప్రజలతో మాట్లాడడం వారి సమస్యలను వారు ప్రతిభలను దేశానికి నెలలో ఒకసారి తెలియజేసే మనసులో మాట 132 నెలలుగా జరుగుతుందని తెలియజేశారు అలాగే ఏదైనా సమస్యలు ఉంటే సమస్యలను పార్టీ పరంగా పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన జన వారధి కార్యక్రమం ప్రతి జిల్లా కలెక్టరేట్లో జరుగుతున్నది అని తెలియజేశారు చివరగా మాజీ మండల అధ్యక్షులు సురేంద్ర మహేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి భవిష్యత్తులో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పాలకుర్తి సోమన్న లద్దగిరి ఓబులేసు వర్కూర్ నరేష్ ముడుమలకుర్తి కోనప్ప శ్రీనివాసులు పులకుర్తి వెంకటరామయ్య నాగేష్ కోడుమూరు పట్టణంలోని బోయ భాస్కర్ హనుమంతు నాయుడు జిల్లా నాయకులు అశోక్ కుమార్ బుగిడే శ్రీనివాసులు మరియు కౌలుట్ల చెన్నా రాయుడు పలువురు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రశిక్షణా తరగతులను విజయవంతం చేశారు.

# కార్పొరేట్ల అనుకూల లేబర్ కోడ్ ల అమలుతో కార్మిక వర్గానికి చీకటి రోజులు

**కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలి**



మన గళం కోడుమూరు: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు కాలరాసి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో తెచ్చిన కార్పొరేట్లకు అనుకూలమైన 4 లేబర్ కోడ్ లను అమలు చేయనున్న 2026 ఏప్రిల్ 1 కార్మిక వర్గానికి బ్లాక్ డే చీకటి రోజులు మొదలైనట్లేనని అందుకే కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని ఏఐటీయూసీ, సిఐటియు సంఘాలు డిమాండ్ చేశాయి. లేబర్ కోడ్ ల అమలును నిరసిస్తూ బ్లాక్ డే పాటించాలన్న అఖిల భారత ట్రేడ్ యూనియన్ లు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం ఏఐటీయూసీ,సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక కోట్ల సర్కిల్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. రాజు, సిపిఎం మండల కార్యదర్శి గఫూర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ల అమలు పేరుతో ఇప్పటి వరకు ఉన్న కార్మిక చట్టాల రక్షణ కవచాన్ని కార్మిక ద్రోహులు నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆయనకు వంత పాడుతున్న నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు చిద్రం చేస్తున్నాయని ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో కార్మిక వర్గం రక్తం చిందించి సాధించుకున్న హక్కులపై కార్పొరేట్లకు లాభాలను దోచిపెట్టడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ కనుసన్నలలోని కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తున్నదన్నారు ఇది యూనియన్ల ఏర్పాటుకు అడ్డంకులు, సమ్మె హక్కుపై ఆంక్షలు 8 గంటల పని విధానాన్ని తుంగలో తొక్కడం పని గంటల పెంపు శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు గిగ్ పనులు, భద్రతా చర్యలకు తూట్లు పొడవడం తదితర చర్యలతో తెచ్చిన లేబర్ కోడ్ లు దేశ వ్యాప్తంగా కార్మికుల జీవితాలకు ప్రమాద ఘంటికలు మోగించబోతున్నాయి అన్నారు. కార్మిక వర్గం మనుగడ సాగించాలంటే లేబర్ కోడ్ల రద్దు తప్ప మరో మార్గం లేదని వారు అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడినాడాలని లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని,పాత కార్మిక చట్టాలనే అమలు చేయాలని,విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, గ్రామీణ పేదల ఉపాధి హక్కును దిగమింగిన కేంద్రం తీరు గర్హనీయమని మహాత్మా గాంధీ పేరుని తొలగించడం హేయమైన చర్య అని దానిని యథాతతంగా పునరుద్ధరించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, స్కీం వర్కర్లను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ సంస్థల విక్రయాలను ఆపాలని, బ్యాంకు ఉద్యోగులకు వారంలో ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేటు-మతతత్వ కూటమి ప్రభుత్వాలు సాగిస్తున్న కార్మిక ప్రజా కంటక పాలనకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులు రైతులు వ్యవసాయ కార్మికులతో సహా సమస్త శ్రమజీవులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ సంఘాల నాయకులు మద్దూర్ చిన్న రాముడు, వీరన్న, మధు, విశ్వనాథ్, సులోచన, చేనేత రాష్ట్ర నాయకులు మాధవ స్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కృష్ణ,హమాలీ, ఆటో యూనియన్, జీపు డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైల గిరిప్రదక్షిణ





మనగళం శ్రీశైలం : ఈ రోజు (01.04.2026) ఉదయానికి పౌర్ణమి ఘడియలు రావడంతో దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది.ఈ రోజు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది.ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

# కుంభోత్సవ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

మనగళం శ్రీశైలం : ఏప్రియల్ 7న శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవరాత్వికబలిగా గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాసి సమర్పణకుంభోత్సవ నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా క్యూలైన్ల నిర్వహణ ఏప్రియల్ 7వ తేదీన శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరుగనున్నది. సాత్వికబలిగా గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాసిని సమర్పించేందుకు ఈ వార్షిక కుంభోత్సవం జరిపించబడుతోంది. ఈ సందర్భముగా కుంభోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై చర్చించేందుకు ఈ రోజు (01.04.2026) దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానం వైదిక సిబ్బంది, శాఖాధిపతులు, అన్ని విభాగాల పర్యవేక్షకులతో పాటు స్థానిక తహశీల్దార్ శ్రీ కె.వి. శ్రీనివాసులు, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ గంగనాథ్ బాబు, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ముఖ్యంగా కుంభోత్సవంలో ఆయా కైంకర్యాలన్నింటినీ పరిపూర్ణంగా జరిపించాలని వైదిక సిబ్బందికి సూచించారు. కుంభోత్సవం రోజు సాయంకాలం అమ్మవారి దర్శనాల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఈ సమయాన క్యూ లైన్లలో తొక్కిసలాట లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని దేవస్థాన భద్రతా విభాగపు పర్యవేక్షకులను ఆదేశించారుకుంభోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయ మెట్లమార్గంలో అదనపు క్యూలైన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. క్యూలైన్ల నిర్వహణ ప్రణాళికబద్ధంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు.ఏప్రియల్ 8వ తేదీన ఉదయం గం.7.30ల నుంచి దర్శనాలు, ఆర్జితసేవలు మొదలయ్యేలాగున చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా దేవదాయ చట్టమునననుసరించి క్షేత్ర పరిధిలో జంతు మరియు పక్షి బలులు మరియు జీవహింస పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. అందుకే పక్షి మరియు జంతుబలుల నిషేధానికి అవసరమగు అన్ని చర్యలను చేపట్టాలని, నిషేధం అమలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయమై భక్తులకు కూడా తగిన అవగాహన కల్పించాలన్నారు. భక్తులలో అవగాహన కల్పించేందుకు ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా జంతుబలి నిషేధాన్ని గురించి విస్తృత ప్రచారం చేయవలసినదిగా ఆలయ మరియు ప్రచార విభాగాలను ఆదేశించారు.క్షత్రపరిధిలో జంతు, పక్షిబలి నిరోధానికి ప్రత్యేకం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమైన స్థానిక రెవెన్యూ మరియు పోలీస్ శాఖల పూర్తి సహాయ సహకారాలను అందించాలని ఆ శాఖల స్థానిక అధికారులకు సూచించారు. జంతుబలి నిషేధానికి పోలీస్ మరియు రెవెన్యూ సిబ్బందిచేత తనిఖీ బృందాలను ( మోబైల్‌స్క్వాడ్) ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా ఉత్సవసమయంలో జంతుబలులు నిషేధానికై ప్రత్యేకంగా గస్తీని ఏర్పాటు చేయవలసినదిగా కూడా కార్యనిర్వహణాధికారివారు సూచించారు. ఇందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించవలసినదిగా స్థానికపోలీస్ అధికారులను కోరారు. దేవస్థాన అధికారులకు, సిబ్బందికి కూడా గస్తీకి సంబంధించి ప్రత్యేక విధులను కేటాయించవలసినదిగా పరిపాలనా విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా ఆలయమాడవీధులు, ప్రధానద్వారాలు, అంకాళమ్మ ఆలయం, పంచమఠాల దగ్గర గల మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం వద్ద గల ఛిన్నమస్తాదేవి, పాతవర్క్‌షాప్ వద్ద గల సుంకులమ్మ, పాతాళగంగ మార్గ సమీపంలో గల వజ్రాల గంగమ్మ, టోల్‌గేట్ మొదలైన చోట్ల సిబ్బంది ప్రత్యేక విధులను నిర్వహించాలన్నారు.అదేవిధంగా కుంభోత్సవం రోజుల్లో జంతువులను, పక్షులను బస్సులలో అనుమతించకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆర్.టి.సి. అధికారులను కోరడం జరుగుతుందన్నారు.ఇంకా జంతుబలి



నిషేదాన్ని పకడ్బందిగా అమలు చేసేందుకు దేవస్థానం టోల్‌గేట్ వద్ద ప్రత్యేక తనిఖీ ఏర్పాట్లు చేయవలసినదిగా స్థానిక రెవిన్యూ, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ తనిఖీలకు దేవస్థానం కూడా తగు సిబ్బందిని ఏర్పాటు చేసి సహకరిస్తుందన్నారు. అదేవిధంగా క్షేత్రపరిధిలో జంతుబలి నిషేధం గురించి అవగాహన కల్పించేందుకు పలుచోట్ల విస్తృతంగా బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా ఇంజనీరింగ్ మరియు ప్రచురణల విభాగాన్ని ఆదేశించారు. ఇక కుంభోత్సవం సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్ట్‌లో కుంభోత్సవం ముందు రోజు మరియు కుంభోత్సవం రోజు మద్యం అమ్మకాలను నిలిపివేసేందుకు తగు ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా జిల్లా కలెక్టర్ వారికి విన్నవించాలని కూడా సమావేశంలో నిర్ణయించడం జరిగింది.



# శ్రీస్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : ఈ రోజు (01.04.2026) సాయంత్రానికి పౌర్ణమి ఘడియలు రావడంతో శ్రీస్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

# శ్రీస్వామి అమ్మవార్లకు ఊయలసేవ



మనగళం శ్రీశైలం : ఈ రోజు (01.04.2026) ఉదయానికి పౌర్ణమి ఘడియలు రావడంతో శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## పెరుగుతున్న సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్

ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో కొత్త కార్ల ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో మధ్యతరగతి ప్రజలు సెకండ్ హ్యాండ్ కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరాల్లో రవాణా సౌకర్యం కోసం సొంత వాహనం ఉండాలనే కోరికతో చాలామంది వాడిన కార్లను కొనుగోలు చేస్తున్నారు. అయితే, ఈ మార్కెట్ ఎంత వేగంగా విస్తరిస్తోందో, అదే స్థాయిలో కొనుగోలుదారులు మోసపోయే అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. ఒక వాహనాన్ని కొనేముందు కేవలం దాని బాహ్య రూపాన్ని చూసి మోసపోకుండా, సాంకేతిక మరియు చట్టపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన బాధ్యత కొనుగోలుదారుడిపై ఉంది. సరైన అవగాహన లేకపోతే కష్టపడి సంపాదించిన సొమ్ము వృధా కావడమే కాకుండా, భవిష్యత్తులో చట్టపరమైన చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

వాహనాన్ని ఎంపిక చేసుకునేటప్పుడు మొట్టమొదట చూడాల్సింది దాని ఇంజిన్ కండిషన్ మరియు సర్వీస్ హిస్టరీ. కారు ఎన్ని కిలోమీటర్లు తిరిగింది అనే అంశాన్ని ఓడోమీటర్ రీడింగ్ ద్వారా తెలుసుకోవచ్చు, కానీ ప్రస్తుత కాలంలో దీన్ని ట్యాంపరింగ్ చేసే ముఠాలు పెరిగిపోయాయి. అందుకే అధికారిక సర్వీస్ సెంటర్ల నుండి వాహన నిర్వహణ రికార్డులను సేకరించడం ఉత్తమం. వాహనం గతంలో ఏవైనా ప్రమాదాలకు గురైందా లేదా అనే విషయాన్ని నిపుణులైన మెకానిక్ ద్వారా తనిఖీ చేయించాలి. ఛాసిస్ నంబర్ మరియు ఇంజిన్ నంబర్లు ఆర్సీ బుక్కులో ఉన్న వాటితో సరిపోలుతున్నాయో లేదో స్వయంగా చూసుకోవాలి. టెస్ట్ డ్రైవ్ సమయంలో గేర్ బాక్స్, బ్రేకులు మరియు సస్పెన్షన్ పనితీరును నిశితంగా గమనించడం ద్వారా వాహన నాణ్యతను అంచనా వేయవచ్చు.

చట్టపరమైన పత్రాల విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించకూడదు. ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, చెల్లుబాటులో ఉన్న ఇన్సూరెన్స్ కాపీ, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటివి తప్పనిసరిగా ఉండాలి. ముఖ్యంగా వాహనంపై ఏవైనా పెండింగ్ చలాన్లు లేదా ఫైనాన్స్ బకాయిలు ఉన్నాయో లేదో ఆన్‌లైన్ ద్వారా సరిచూసుకోవాలి. వాహనంపై హైపోథికేషన్ ఉంటే, సంబంధిత బ్యాంకు నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకోవడం మర్చిపోకూడదు. కారు యజమాని వివరాలు మరియు ఆధార్ కార్డు వంటి గుర్తింపు పత్రాలను కూడా ధృవీకరించుకోవాలి. పత్రాలు అసంపూర్తిగా ఉన్న వాహనాలను ఎంత తక్కువ ధరకు వచ్చినా కొనుగోలు చేయకపోవడమే శ్రేయస్కరం.

ఆర్టీవో నిబంధనల ప్రకారం యాజమాన్య బదిలీ ప్రక్రియ అత్యంత కీలకం. వాహనం కొనుగోలు చేసిన వెంటనే నిర్ణీత గడువులోగా పేరు మార్పిడి కోసం ఫామ్ 29 మరియు ఫామ్ 30 పై సంతకాలు తీసుకోవాలి. ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి చెందిన వాహనం అయితే ఎన్ఓసీతో పాటు రీ-రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ ద్వారా ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చు. యాజమాన్యం మారిన తర్వాతే ఇన్సూరెన్స్‌ను కూడా కొత్త యజమాని పేరు మీదకు బదిలీ చేయించాలి. లేనిపక్షంలో ప్రమాదం జరిగినప్పుడు క్లెయిమ్ పొందే అవకాశం ఉండదు మరియు పాత యజమాని కూడా ఇబ్బందుల్లో పడే అవకాశం ఉంటుంది.

సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్‌లో మధ్యవర్తులు లేదా అన్-ఆర్గనైజ్డ్ డీలర్ల ద్వారా కొనేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలి. తక్కువ ధర అని ఆశ చూపించి ప్రమాదాలకు గురైన లేదా దొంగిలించబడిన వాహనాలను విక్రయించే ముఠాలు చురుగ్గా ఉన్నాయి. వీలైనంత వరకు గుర్తింపు పొందిన కంపెనీల సెకండ్ హ్యాండ్ షోరూమ్‌ల ద్వారా కొనుగోలు చేయడం వల్ల కొంతవరకు గ్యారెంటీ ఉంటుంది. అక్కడ వాహనాలను మల్టీ-పాయింట్ చెక్ చేసి విక్రయిస్తారు కాబట్టి మోసపోయే అవకాశం తక్కువ. వ్యక్తిగతంగా తెలిసిన వారి నుండి లేదా నమ్మకమైన డీలర్ల నుండి కొనుగోలు చేయడం ఉత్తమ మార్గం. ధర విషయంలో బేరసారాలు ఆడే ముందు మార్కెట్ విలువను ఒకసారి విశ్లేషించుకోవడం మంచిది. ఆర్థికంగా చూస్తే, సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేయడం వల్ల ప్రారంభ తరుగుదల భారం తగ్గుతుంది. కొత్త కారు షోరూమ్ నుండి బయటకు రాగానే దాని విలువ గణనీయంగా తగ్గుతుంది, కానీ వాడిన కారు విషయంలో ఆ నష్టం ఉండదు. అయితే, పాత కారు నిర్వహణ ఖర్చులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి, ఆ ఖర్చులను కూడా బడ్జెట్‌లో భాగం చేసుకోవాలి. ముఖ్యంగా టైర్లు, బ్యాటరీ మరియు ఆయిల్ మార్పు వంటి ప్రాథమిక ఖర్చులను ముందే అంచనా వేయాలి. తక్కువ బడ్జెట్‌లో విలాసవంతమైన కారు కావాలనుకునే వారికి సెకండ్ హ్యాండ్ మార్కెట్ ఒక వరమే, కానీ అది విజ్ఞతతో కూడిన నిర్ణయం కావాలి. సాంకేతికత అందుబాటులోకి రావడంతో ఇప్పుడు కారు వివరాలను మొబైల్ యాప్‌ల ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. 'వాహన్' పోర్టల్ ద్వారా ఇంజిన్ నంబర్, రిజిస్ట్రేషన్ తేదీ వంటి కీలక సమాచారాన్ని పొందవచ్చు. కొనుగోలు ఒప్పందాన్ని రాసుకోవడం వల్ల భవిష్యత్తులో తలెత్తే వివాదాల నుండి రక్షణ లభిస్తుంది. కారును కొనుగోలు చేసిన సమయం నుండి బదిలీ ప్రక్రియ పూర్తయ్యే వరకు జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యులో ఒప్పందంలో స్పష్టంగా పేర్కొనాలి. నగదు చెల్లింపుల కంటే ఆన్‌లైన్ లేదా బ్యాంక్ ద్వారా చెల్లింపులు చేయడం వల్ల లావాదేవీలకు ఆధారం ఉంటుంది. ఇది నల్లధనం లేదా ఇతర అక్రమాలకు తావు లేకుండా చేస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు అనేది ఒక తెలివైన ఆర్థిక నిర్ణయం కావచ్చు, అది సరైన పద్ధతిలో జరిగినప్పుడు మాత్రమే. ఆతురత పడకుండా అన్ని పత్రాలను పరిశీలించి, వాహన నాణ్యతను ధృవీకరించుకున్న తర్వాతే ముందడుగు వేయాలి. ఆర్టీవో నిబంధనలను పాటించడం వల్ల చట్టపరమైన రక్షణ లభిస్తుంది. మీ ప్రయాణం సురక్షితంగా మరియు సుఖవంతంగా ఉండాలంటే కొనేముందు చేసే చిన్న పరిశోధన ఎంతో మేలు చేస్తుంది. వినియోగదారులు అప్రమత్తంగా ఉండి మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలని 'డిజైనర్ టెక్ గురు' ఆకాంక్షిస్తోంది. సరైన వాహనాన్ని ఎంచుకుని మీ సొంత కారు కలను నిజం చేసుకోండి.

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (01.04.2026) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది.
ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# అక్కమహాదేవి జయంతి



మనగళం శ్రీశైలం : శ్రీశైలమల్లికార్జునస్వామివారి పరమ భక్తులలో ఒకరైన శివశరణి అక్కమహాదేవి వారి జయంత్యోత్సవం ఈ రోజు (01.04.2026) ఉదయం సంప్రదాయబద్దంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి వారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం తదితర విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ విశేషకార్యక్రమంలో భాగంగా ముందుగా జయంత్యోత్సవ సంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం స్తోత్రపఠనతో అక్కమహాదేవి వారిని పంచామృతాలతోనూ, ఆలయప్రాంగణంలోని మల్లికాగుండ జలంతోనూ అభిషేకించి షోడశోపచారపూజ చేయడం జరిగింది. చివరగా అక్కమహాదేవి వారికి పుష్పాంజలి సమర్పించబడింది. కాగా 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాన శివశరణులుగా ప్రసిద్ధి పొందిన మహాభక్తులలో అక్కమహాదేవి ఒకరు. వీరవిరాగిణిగా పేరొందిన అక్కమహాదేవి, శ్రీశైలమల్లికార్జునస్వామివారిని తమ భాగస్వామిగా భావించి తరించింది. శ్రీశైల మల్లికార్జునుడిపై ఎన్నో వచనాలను చెప్పిన అక్కమహాదేవి సంస్కృత,కన్నడ భాషలలో ఎంతో ప్రవీణురాలని చెప్పబడుతోంది. కన్నడ వచన సారస్వతంలో ఈమెను విశిష్ట వచనా రచయిత్రిగా సాహితీవేత్తలు పేర్కొంటారు. ఇప్పటికీ అక్కమహాదేవి వచనాలు శివశరణాలనే పేరుతో ఎంతో ప్రచారంలో ఉన్నాయి. ఈ వచనాలలో మధుర భక్తే కాకుండా జ్ఞాన, వైరాగ్యాలకు సంబంధించిన ఎన్నో అంశాలు కనిపిస్తాయి. శ్రీశైల మల్లికార్జునునిలో ఐక్యం కావాలనే చిరకాలవాంఛ గల అక్కమహాదేవి తన జీవితపు చివరి రోజులను శ్రీశైలంలోనే గడిపింది. ప్రస్తుతం అక్కమహాదేవి గుహలుగా పిలువబడుతున్న ఇక్కడి గుహలలో కొంతకాలం తపస్సు చేసిన ఈ సాధకురాలు ఇక్కడి కదళీవనంలో మరికొంతకాలం తపస్సుచేసి, ఈ కదళీవనంలోనే సిద్ధి పొందింది. ఆలయప్రాంగణములోని అక్కమహాదేవివారికి ప్రతిరోజు కూడా పూజాదికాలు జరిపించబడుతున్నాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, సహాయ కార్యనిర్వహణాధికారి కె.వెంకటేశ్వరరావు, బి.మల్లికార్జునరెడ్డి, పర్యవేక్షకులు డి. రాధకృష్ణ, అర్చకస్వాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రవచనం : అక్కమహాదేవిజయంతిని పురస్కరించుకుని ఈ రోజు ( 01.04.2026) సాయంకాలం భ్రామరీ కళావేదిక ( నిత్యకళారాదన వేధిక) పై అక్కమహాదేవి జీవిత విశేషాలపై డా. ఎం. మహంతయ్య వారి ప్రవచన కార్యక్రమము ఏర్పాటు చేయబడింది.

## అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం

మనగళం శ్రీశైలం : శ్రీ పి. కృష్ణమరాజు, గుంటూరు వారు ఈ రోజు ( 01.04.2026) అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాద్‌కు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



# పంచమవేదకూచిపూడి నృత్యాలయం, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య








మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (31.03.2026) శ్రీ పంచమవేదకూచిపూడి నృత్యాలయం, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.
ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, పార్వతీవలభా,శివతాండవం, భో...శంభో, లింగాష్టకం, శివాష్టకం, నమశ్శివాయతే తదితర గీతాలకు, అష్టకాలకు సౌమ్య, చందన, అక్షర, పూజ, సహస్ర, మానస, నిత్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# యాలకులు: చిన్న గింజలో పెద్ద ఆరోగ్య రహస్యాలు



డెస్క్, మన గళం, ఆరోగ్యం : భారతీయ వంటగదిలో మసాలా దినుసులకు ప్రత్యేక స్థానం ఉంది. వాటిలో యాలకులు తమ సువాసన, రుచితో మాత్రమే కాదు ఆరోగ్య ప్రయోజనాలతో కూడా ప్రత్యేక గుర్తింపు పొందాయి. పాయసం, టీ, బిర్యానీ వంటి వంటకాలలో వాడే ఈ చిన్న గింజలో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ముఖ్యంగా ప్రస్తుత ఎండకాలంలో ప్రతిరోజూ ఒక యాలకును నమలడం ద్వారా శరీరాన్ని లోపల నుంచే రక్షించుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. ఖరీదైన మందులు అవసరం లేకుండా సహజంగా ఆరోగ్యాన్ని కాపాడుకునే మార్గంగా యాలకులు నిలుస్తున్నాయి. ఎండల తీవ్రత పెరుగుతున్న సమయంలో శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడం చాలా ముఖ్యం. యాలకులు సహజ కూలెంట్‌గా పనిచేస్తాయి. ఎండలో బయటకు వెళ్లే ముందు ఒక

యాలకును నమలడం వల్ల శరీరంలో చల్లదనం నిల్వ ఉంటుంది. వడదెబ్బ ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. శరీరంలో వేడి అధికమైతే వచ్చే అలసట, తలనొప్పి వంటి సమస్యలను కూడా యాలకులు తగ్గిస్తాయి. అందుకే వేసవిలో యాలకులు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదిగా భావిస్తున్నారు. జీర్ణక్రియలో యాలకుల పాత్ర ఎంతో కీలకం. భోజనం చేసిన తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు చాలా మందిని ఇబ్బంది పెడతాయి. ఈ సమయంలో ఒక యాలకును నమలడం వల్ల జీర్ణరసాల ఉత్పత్తి పెరిగి ఆహారం త్వరగా అరిగేలా చేస్తుంది. అలాగే యాలకులు కడుపులోని హానికర బ్యాక్టీరియాను తగ్గించి జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచుతాయి. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి కూడా



యాలకులు ఉపశమనం కలిగిస్తాయి. దగ్గు, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలకు యాలకుల పొడి వేడి నీటితో తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. నోటి ఆరోగ్యానికి యాలకులు అద్భుతమైన సహజ పరిష్కారం. నోటి దుర్వాసన సమస్యను తగ్గించడంలో ఇవి అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. దంతాలు, చిగుళ్లలో ఉండే బ్యాక్టీరియాను తగ్గించి నోటి పరిశుభ్రతను కాపాడుతాయి. అదేవిధంగా యాలకులు రక్తాన్ని శు ద్ధి చేయడంలో సహాయపడతాయి. దీనివల్ల చర్మంపై మొటిమలు తగ్గి సహజ కాంతి వస్తుంది. నోటి పూతలు ఉన్నవారు యాలకుల పొడిని తేనెతో కలిపి వాడితే త్వరగా ఉపశమనం పొందవచ్చు. మొత్తంగా చూస్తే యాలకులు కేవలం వంటలలో రుచి కోసం వాడే దినుసు మాత్రమే కాదు, మన ఇంట్లోనే ఉండే సహజ ఔషధం. ప్రతిరోజూ ఒక యాలకును జీవితంలో భాగం చేసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటం, శరీరం చల్లగా ఉండటం, నోటి ఆరోగ్యం కాపాడుకోవడం వంటి అనేక ప్రయోజనాలు పొందవచ్చు. అయితే ఏదైనా పరిమితి మించకుండా వాడటం అవసరం. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# వేసవిలో ఆహారపు పొరపాట్లు.. ఆరోగ్యానికి ముప్పు

- పచ్చళ్లు, మసాలా వంటలు  శరీర ఉష్ణోగ్రత పెంపు
- డీప్ ఫ్రై, ప్యాక్ ఫుడ్స్  నీరసం, డీహైడ్రేషన్ ముప్పు
- కెఫీన్, హెవీ నాన్ వెజ్  వేసవిలో మరింత ప్రమాదం



డెస్క్, మన గళం, ఆరోగ్యం : వేసవికాలంలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం అత్యంత అవసరం. అయితే మనం రుచి కోసం ఆశగా తినే కొన్ని ఆహార పదార్థాలు ఈ కాలంలో శరీరానికి హాని చేయవచ్చు. ముఖ్యంగా పచ్చళ్లు, కారం ఎక్కువగా ఉండే మసాలా వంటకాలు శరీర ఉష్ణోగ్రతను పెంచి అలసట, నీరసం వంటి సమస్యలకు కారణమవుతాయి. పచ్చళ్లలో అధికంగా ఉండే ఉప్పు శరీరంలో నీటిని నిల్వ ఉంచి తరచూ మూత్ర విసర్జనకు దారితీస్తుంది. దీంతో లోపల నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్ సమస్య తలెత్తుతుంది. డీప్ ఫ్రై చేసిన స్నాక్స్, చాట్స్ వంటి వాటిలో నూనె, ఉప్పు అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఇవి శరీరంలోని ఎలక్ట్రోలైట్ సమతుల్యతను దెబ్బతీసి దాహాన్ని పెంచుతాయి. అలాగే ప్యాక్ చేసిన నమ్‌కీన్స్, మసాలా పాపడ్ వంటి పదార్థాల్లో ప్రిజర్వేటివ్స్ ఎక్కువగా ఉండటం వల్ల ఇవి శరీరానికి హానికరంగా మారుతాయి. మొదట ఇవి తిన్నప్పుడు శక్తి వచ్చినట్లు అనిపించినా, కొద్దిసేపటికే నీరసం, అలసట పెరిగే అవకాశం ఉంది. వేసవిలో చాలా మంది వేడి ఛాయ్ లేదా కోల్డ్ కాఫీ వంటి కెఫీన్ పానీయాలు ఎక్కువగా తీసుకుంటారు. కానీ కెఫీన్ మూత్ర విసర్జనను పెంచి శరీరంలోని ద్రవాలను తగ్గిస్తుంది. దీంతో డీహైడ్రేషన్ ప్రమాదం మరింత పెరుగుతుంది. అలాగే అధిక మసాలాలు, నూనెతో తయారైన నాన్ వెజ్ వంటకాలు శరీరంలో వేడిని పెంచి దాహాన్ని పెంచుతాయి. అందుకే ఈ ఎండల సమయంలో వీలైనంత వరకు చల్లదనం కలిగించే ఆహారాలు, పానీయాలు తీసుకోవడం మంచిది. పండ్లు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి సహజ పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలి. రుచి కోసం ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టకుండా, సరైన ఆహార అలవాట్లతో వేసవిని ఆరోగ్యంగా గడపాలని నిపుణులు సూచిస్తున్నారు.



# ఉదయం అలవాట్లు మార్చితే చర్మం మెరుస్తుంది.. రోజంతా ఉత్సాహం గ్యారంటీ

- టీ, కాఫీకి బదులుగా ఆరోగ్యకర ఆరంభం
- తప్పుడు అల్పాహారం  ముడతలు, అలసటకు కారణం
- సరైన ఆహారంతో శరీరానికి శక్తి, చర్మానికి కాంతి

డెస్క్, మన గళం, ఆరోగ్యం: రోజంతా ఉత్సాహంగా, చైతన్యవంతంగా ఉండాలంటే ఉదయం ప్రారంభం చాలా ముఖ్యమైనది. చాలామంది నిద్రలేవగానే టీ లేదా కాఫీ తాగడం అలవాటు చేసుకుంటారు. కానీ వీటిలో ఉండే కెఫీన్ వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి చర్మం పొడిబారే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రలేవగానే ముందుగా ఒక గ్లాసు మంచినీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా రోజుకు సరైన ప్రారంభాన్ని ఇస్తుంది. ఇంకా గోరువెచ్చని నీటిలో ఒకటి నుంచి రెండు





టీస్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గి జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే పరిమితంగా మాత్రమే తీసుకోవడం అవసరం. సరైన మోతాదులో తీసుకుంటే శరీరానికి శక్తి అందుతుంది. ఉదయం పూట బిస్కెట్లు, కేకులు వంటి గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది కాదు. ఇవి ఇన్సులిన్ స్థాయిలను ప్రభావితం చేసి మధుమేహం ప్రమాదాన్ని పెంచడమే కాకుండా చర్మంపై ముడతలు, అలసట వంటి సమస్యలకు దారితీస్తాయి. వీటి బదులుగా జింక్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం మంచిది. ఇవి చర్మాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. చాక్లెట్లు, చీజ్, బర్గర్లు వంటి ఫాస్ట్ ఫుడ్స్‌ను ఉదయం పూర్తిగా నివారించాలి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని ఇవ్వకపోగా కొవ్వు పేరుకుపోయేలా చేస్తాయి. అలాగే పండ్ల రసాలకంటే పండ్లను నేరుగా తినడం వల్లే పూర్తి పోషకాలు అందుతాయి. రసాల్లో చక్కెర కలిపితే అది డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. కాబట్టి సరైన ఆహార అలవాట్లతో ఉదయం ప్రారంభిస్తే ఆరోగ్యంతో పాటు చర్మ సౌందర్యాన్ని కూడా సులభంగా కాపాడుకోవచ్చు.

# చెవిలో మోగే శబ్దం అలక్ష్యం చేయొద్దు..

- చెవి మైనం నుంచి టిన్నిటస్ వరకు సమస్యల శ్రేణి
- నిశ్శబ్దంలో పెరిగే శబ్దం  మెదడు ప్రభావం
- సౌండ్ థెరపీ, జీవనశైలి మార్పులతో ఉపశమనం





డెస్క్, మన గళం, ఆరోగ్యం : చెవిలో సహజంగా ఏర్పడే మైనం మన చెవులను రక్షించే ముఖ్యమైన పదార్థం. ఇది చెవి కెనాల్‌ను శు భ్రంగా ఉంచి బ్యాక్టీరియా నుంచి రక్షణ కల్పిస్తుంది. అయితే ఈ మైనం అధికంగా పేరుకుపోతే వినికిడి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చెవిలో బ్లాక్ అయిన భావన, నొప్పి, మోగుతున్న శబ్దం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో వైద్యుల సహాయం తీసుకోవడం అవసరం. టిన్నిటస్‌గా పిలిచే చెవిలో మోగే శబ్దం సమస్య రాత్రి సమయంలో మరింత తీవ్రంగా అనిపిస్తుంది. పగటి సమయంలో ట్రాఫిక్, మాట్లాడే శబ్దాలు ఈ అసహజ శబ్దాన్ని కప్పిపుచ్చుతాయి. కానీ రాత్రి నిశ్శబ్దంలో ఈ శబ్దం స్పష్టంగా వినిపిస్తుంది. దీనికి కారణం మెదడు వినికిడి లోపాన్ని భర్తీ చేయడానికి తన సున్నితత్వాన్ని పెంచుకోవడమే. ఈ ప్రక్రియను ఆడిటరీ గెయిన్ అని అంటారు. ఈ సమస్య నిద్రపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా లోతైన నిద్ర దశలు తగ్గిపోవడం వల్ల ఉదయం అలసట, ఆందోళన, రక్తపోటు వంటి సమస్యలు ఎదురవుతాయి. కొన్నిసార్లు ఇది నిద్రలేమికి దారితీస్తుంది. టిన్నిటస్ కేవలం చెవికి సంబంధించిన సమస్య మాత్రమే కాకుండా మెదడు కార్యకలాపాలతో కూడా సంబంధం కలిగి ఉందని నిపుణులు చెబుతున్నారు. టిన్నిటస్‌ను తగ్గించేందుకు సౌండ్ థెరపీ ఉపయోగకరంగా ఉంటుంది. వైట్ నాయిస్, వర్షం లేదా సముద్ర అలల శబ్దాలు వినడం ద్వారా చెవిలో మోగే శబ్దం తగ్గుతుంది. నిద్రకు ముందు స్క్రీన్‌లకు దూరంగా ఉండడం, మృదువైన లైటింగ్ ఉపయోగించడం, శ్వాస వ్యాయామాలు చేయడం వంటి అలవాట్లు కూడా సహాయపడతాయి. జీవనశైలిలో మార్పులు, ఉప్పు మరియు మద్యం తగ్గించడం, శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను నియంత్రించుకోవచ్చు.

# పనీర్: ఆరోగ్యానికి మిత్రమా..? లేక ప్రమాదమా..? పూర్తి నిజాలు ఇవే



డెస్క్, మన గళం, ఆరోగ్యం :  పనీర్ భారతీయ వంటకాలలో అత్యంత ప్రాచుర్యం పొందిన పాల ఉత్పత్తుల్లో ఒకటి. శాకాహారులు ముఖ్యంగా ప్రోటీన్ అవసరాలను తీర్చుకోవడానికి పనీర్‌ను ఎక్కువగా తీసుకుంటారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా అనేక పోషకాలు కలిగి ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే పనీర్‌ను ఎలా, ఎంత మోతాదులో తీసుకుంటున్నామన్నది చాలా ముఖ్యం. పనీర్‌లో అధికంగా ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాల పెరుగుదలకు, శరీర బలానికి కీలకంగా పనిచేస్తుంది. వ్యాయామం చేసే వారు, జిమ్‌కు వెళ్లే వారు పనీర్‌ను తమ డైట్‌లో చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. అలాగే ఇందులో కాల్షియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా ఉండటం వల్ల ఎముకలు, పళ్లు బలంగా ఉండేందుకు సహాయపడుతుంది. పెరుగుతున్న పిల్లలు, వృద్ధులకు ఇది ఉపయోగకరమైన ఆహారం. పనీర్‌లో విటమిన్ బి సమూహాలు, ముఖ్యంగా విటమిన్ బి12 ఉండటం వల్ల శరీరంలో శక్తి ఉత్పత్తి మెరుగుపడుతుంది. నరాల వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి ఇది సహాయపడుతుంది. అదేవిధంగా పనీర్ తిన్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది, అందువల్ల ఆకలి నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు తక్కువ కొవ్వు ఉన్న పనీర్‌ను పరిమితంగా తీసుకుంటే మంచిది. అయితే పనీర్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల దీనిని అధికంగా తీసుకుంటే సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా ఫుల్ ఫ్యాట్ పనీర్ ఎక్కువగా తింటే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగి గుండె సంబంధిత సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. అలాగే జీర్ణక్రియ మందగించడం, బరువు పెరగడం వంటి సమస్యలు కూడా రావచ్చు. కాబట్టి రోజుకు 50 నుండి 100 గ్రాముల మధ్య మాత్రమే తీసుకోవడం ఉత్తమం. మొత్తంగా చూస్తే పనీర్ ఆరోగ్యకరమైన ఆహారం అయినప్పటికీ మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. సరైన డైట్‌తో కలిపి తీసుకుంటే ఇది శరీరానికి బలం, శక్తిని అందిస్తుంది. అధికంగా తీసుకుంటే మాత్రం ప్రయోజనాలకంటే సమస్యలే ఎక్కువ అవుతాయి. కాబట్టి సమతుల్య ఆహారంలో భాగంగా పనీర్‌ను చేర్చుకుంటే ఆరోగ్యాన్ని సులభంగా కాపాడుకోవచ్చు.

గురువారం
02 - 04 - 2026

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# ఐదు భాషల్లో ఫుల్ బిజీగా ఉన్న లేడీ సూపర్ స్టార్

హైదరాబాద్, మన గళం, సినిమా : దక్షిణ భారత సినీ పరిశ్రమలో లేడీ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన నయనతార ప్రస్తుతం ఐదు భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారింది. తెలుగుతో పాటు తమిళ్, హిందీ, మలయాళం, ఇప్పుడు కన్నడలో కూడా సినిమాలు చేస్తూ తన క్రేజ్‌ను మరింత పెంచుకుంటోంది. 'లేడీ సూపర్ స్టార్' అనే బిరుదుతో ప్రేక్షకుల మన్ననలు పొందిన నయనతార, బాలీవుడ్‌లోకి కూడా విజయవంతంగా అడుగుపెట్టింది. జవాన్ సినిమాలో షారుఖ్ ఖాన్ సరసన నటించి తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. నయనతార అసలు పేరు డయానా మరియం కురియన్. 2003లో మలయాళ చిత్రం 'మనసీనక్కరే'తో సినీ ప్రయాణం ప్రారంభించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తమిళంలో 'అయ్యా' ఆమెకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది.

తెలుగులో శ్రీరామరాజ్యం సినిమాలో ఆమె నటనకు మంచి ప్రశంసలు లభించాయి. ఈ చిత్రానికి ఫిలింఫేర్ అవార్డును కూడా అందుకుంది. కెరీర్‌లో మాత్రమే కాదు, వ్యక్తిగత జీవితంలోనూ ఆమె ఎన్నో మార్పులు చూసింది. 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్ను వివాహం చేసుకుంది. తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు పిల్లలకు తల్లిగా మారింది. ప్రస్తుతం నయనతార దక్షిణ భారతంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలిచింది. ఒక్కో సినిమాకు రూ.20–25 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు సమాచారం. ఇక సినిమాల విషయంలో ఆమె స్పీడ్ మరింత పెంచింది. ఇప్పటికే పలు ప్రాజెక్టులు లైన్లో ఉండగా, ఐదు భాషల్లో సినిమాలు చేస్తూ యమా బిజీగా కొనసాగుతోంది. ఇదే కారణంగా నయనతార క్రేజ్ రోజురోజుకూ పెరుగుతూ 'లేడీ సూపర్ స్టార్' బిరుదుకు తగినట్లుగా దూసుకుపోతోంది.

# ఎల్లమ్మకు ఇంతమంది హీరోలు ఎందుకు మారారు..



హైదరాబాద్,మన గళం, సినిమా : తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన బలగం సినిమాతో ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టిని తనవైపు తిప్పుకున్న వేణు ఎల్దండి ఇప్పుడు 'ఎల్లమ్మ' సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. కమెడియన్‌గా జబర్దస్త్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న వేణు, దర్శకుడిగా మారిన తర్వాత తన కథలతో ప్రత్యేక ముద్ర వేసుకున్నాడు. 'బలగం' సినిమా భారీ విజయంతో పాటు అవార్డులను కూడా సొంతం చేసుకోవడంతో వేణు తదుపరి సినిమా 'ఎల్లమ్మ'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాలో ప్రముఖ సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ హీరోగా నటించడం విశేషం. అయితే ఈ సినిమా ప్రారంభం నుంచి హీరో మార్పులపై అనేక వార్తలు వినిపించాయి. మొదట హీరోగా నానిను అనుకున్నారు. ఆ తర్వాత నితిన్ పేరు తెరపైకి వచ్చింది. కానీ ఆయన కూడా ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు సమాచారం. మధ్యలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్నాడని ప్రచారం జరిగినప్పటికీ, చివరికి దేవీ శ్రీ ప్రసాద్‌తో సినిమాను ఫైనల్ చేశారు. ఇంతమంది హీరోలు మారడానికి గల అసలు కారణాన్ని వేణు తాజాగా వెల్లడించాడు. కథను మొదట రాసే సమయంలో ఒక హీరోను ఊహించుకుని రాస్తామని, కానీ కథ అభివృద్ధి చెందే కొద్దీ పాత్రలో మార్పులు వస్తాయని తెలిపారు. పాత్రకు తగ్గట్టు నటుడిని ఎంపిక చేయాల్సి రావడం వల్ల హీరోలు మారాల్సి వస్తుందని చెప్పారు. అదేవిధంగా, కాల్‌షీట్లు కూడా ఒక ముఖ్య కారణమని వెల్లడించారు. హీరోల డేట్స్ అందుబాటులో లేకపోవడం వల్ల కూడా మార్పులు జరగవచ్చని వివరించారు. మొత్తానికి, సినిమా అవుట్‌పుట్ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఉత్తమ ఫలితం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు వేణు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ 'ఎల్లమ్మ' సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి.

# పెళ్లిపై సాయి పల్లవి సంచలన వ్యాఖ్యలు..



హైదరాబాద్, మన గళం, సినిమా :టాలీవుడ్‌లో తన సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సాయి పల్లవి మరోసారి తన ఆలోచనా విధానంతో అందరి దృష్టిని ఆకర్షించింది. పెళ్లి అనే అంశంపై ఆమె చేసిన తాజా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారితీశాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాయి పల్లవి.. పెళ్లి గురించి సమాజంలో ఉన్న విభిన్న అభిప్రాయాలపై మాట్లాడింది. "చాలామంది పెళ్లి చేసుకున్న తర్వాత మిగతావారికి 'పెళ్లి చేసుకోకపోవడమే మంచిది' అని చెబుతుంటారు. అలాంటి మాటలు వింటూ పెరిగిన నేను, ఒక దశలో పెళ్లిపై పెద్దగా పాజిటివ్ అభిప్రాయం ఏర్పరుచుకోలేకపోయాను" అని ఆమె చెప్పింది. అయితే ఈ అభిప్రాయం ఒక్క వైపు మాత్రమే కాదని, పెళ్లి అనే బంధం మనిషి జీవితంలో ఎంతో ముఖ్యమని కూడా ఆమె స్పష్టం చేసింది. "నన్నడిగితే ప్రతి బంధానికి మూలం పెళ్లే. ఒక కుటుంబం, ఒక వ్యవస్థ, అనుబంధాలు ఇవన్నీ పెళ్లి వల్లే ఏర్పడతాయి. మనిషి జీవితంలో అనుభవించే అనేక భావోద్వేగాలకు, అనుబంధాలకు ఇది పునాది" అని వివరించింది. తన భావనను మరింత బలంగా చెప్పడానికి సాయి పల్లవి ఒక భావోద్వేగ ఉదాహరణను ఇచ్చింది. "మనకు చిన్న చిన్న విషయాల్లో కూడా ఆదరణ అవసరం అవుతుంది. ఉదాహరణకు.. మనం మధ్యరాత్రి భోజనం చేయకుండా అలుగుతుంటే, మనల్ని బుజ్జగించి తినిపించేది అమ్మ మాత్రమే. ఆ అమ్మ అనే బంధం ఎలా ఏర్పడింది? అది కూడా పెళ్లి అనే వ్యవస్థ వల్లే కదా" అని ప్రశ్నించింది. ఆమె మాటల్లో పెళ్లిపై విమర్శ మాత్రమే కాకుండా, దాని గొప్పతనాన్ని గుర్తించే పరిపక్వత కనిపించడం విశేషం. ఒకవైపు నేటి తరం పెళ్లి అనే బంధాన్ని లైట్‌గా తీసుకుంటున్న తరుణంలో, మరోవైపు ఆ బంధం వెనుక ఉన్న భావోద్వేగ విలువలను గుర్తు చేస్తూ సాయి పల్లవి చెప్పిన మాటలు నెటిజన్లను ఆలోచింపజేస్తున్నాయి. సాయి పల్లవి వ్యక్తిత్వానికి తగ్గట్టుగానే ఆమె అభిప్రాయాలు కూడా ఎప్పుడూ నిష్కపటంగా, నిజాయితీగా ఉంటాయని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. సినిమాల్లోనే కాకుండా నిజ జీవితంలోనూ తన ఆలోచనలతో ప్రత్యేకతను చాటుకుంటున్న ఆమె, మరోసారి తన మాటలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది.

# లేడీ డైరెక్టర్ చున్నీతో సంగీత్ శోభన్ చేసిన పని వైరల్..

హైదరాబాద్, మన గళం, సినిమా : టాలీవుడ్‌లో యంగ్ హీరో సంగీత్ శోభన్, లేడీ డైరెక్టర్ మానస శర్మతో కలిసి చేసిన ఓ చిన్న ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'రాకాస' సినిమా ప్రమోషన్స్ సందర్భంగా జరిగిన ఈ సంఘటనపై నెటిజన్లు విభిన్నంగా స్పందిస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో మహిళా దర్శకులు అరుదుగా కనిపించే సమయంలో, తనదైన స్టైల్‌తో గుర్తింపు తెచ్చుకుంటున్న మానస శర్మ, ఇప్పుడు రాకాస సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రాన్ని నిహారిక కొణిదెల నిర్మిస్తుండగా, జీ స్టూడియోస్ సమర్పిస్తోంది. ఏప్రిల్ 3న ఈ సినిమా విడుదల కానుంది. ఇటీవల మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన ఓ ఈవెంట్‌లో, సంగీత్ శోభన్ తన పక్కన నిలబడి ఉన్న మానస శర్మ చున్నీతో అనుమతి లేకుండానే తన కళ్లద్దాలు తుడుచుకోవడం కనిపించింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, నెటిజన్లు దీనిపై విభిన్నంగా కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఇది సరదాగా జరిగిన విషయం అని భావిస్తుండగా, మరికొందరు మాత్రం "అనుమతి తీసుకుని ఉండాలి" అంటూ అభిప్రాయపడుతున్నారు. "మానస శర్మ చాలా సింపుల్‌గా తీసుకుంది గానీ, వేరే వాళ్లైతే సీరియస్ అయ్యేవాళ్లు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇక దర్శకురాలు మానస శర్మ కెరీర్ విషయానికి వస్తే.. శ్రీకాకుళంలో ప్రారంభమైన ఆమె ప్రయాణం యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్ 'మ్యాడ్ హౌస్'తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత వెబ్ సిరీస్‌లతో తన టాలెంట్‌ను ప్రూవ్ చేసుకుని, ఇప్పుడు ఫుల్ లెంగ్త్ ఫీచర్ ఫిల్మ్‌తో అడుగు పెడుతోంది. మొదట 'రాకాస' కథను వెబ్ సిరీస్‌గా తెరకెక్కించాలని భావించినప్పటికీ, సంగీత్ శోభన్ ఎంట్రీతో ఈ ప్రాజెక్ట్‌ను సినిమాగా మార్చినట్లు తెలుస్తోంది. కథ విన్న వెంటనే నిహారిక కొణిదెల నిర్మాణానికి ముందుకు రావడం విశేషం. బడ్జెట్ పెరిగినా, క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదని చిత్రబృందం చెబుతోంది.

హర్రర్, కామెడీ, ఫాంటసీ ఎలిమెంట్స్ మేళవించిన ఈ సినిమా థియేటర్‌లో మంచి అనుభూతిని ఇస్తుందని దర్శకురాలు నమ్మకం వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్న 'రాకాస' టీమ్, ఈ వైరల్ ఘటనతో మరింత హైలైట్ అయింది.






## మ్యాక్సీకి షాక్.. కాంట్రాక్ట్ జాబితాలో చోటు లేదు




క్యాన్‌బెరా,మన గళం : ఆస్ట్రేలియా వెటరన్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ కు భారీ షాక్ తగిలింది. క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించిన 2026-27 సీజన్ పురుషుల సెంట్రల్ కాంట్రాక్టుల జాబితాలో అతని పేరు లేకపోవడం క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవలి కాలంలో ఫామ్ తగ్గడం, గాయాలతో సతమతమవడం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో మాక్స్‌వెల్‌కు ఇది పెద్ద దెబ్బగా మారింది. ఇక ఈ జాబితాను పరిశీలిస్తే టెస్టు స్పెషలిస్టులకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. రాబోయే 12 నెలల్లో ఆస్ట్రేలియా జట్టు మొత్తం 15 టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో స్వదేశంలో 6 టెస్టులు, విదేశాల్లో 8 టెస్టులు ఉండనున్నాయి. రిటైర్మెంట్ కారణంగా ఉస్మాన్ ఖవాజా, అలాగే పేలవ ఫామ్‌లో ఉన్న సామ్ కాన్‌స్టాస్, జై రిచర్డ్‌సన్, లాన్స్ మోరిస్, మాట్ షార్ట్‌లకు కూడా ఈసారి కాంట్రాక్టుల్లో చోటు దక్కలేదు.

2026-27 సెంట్రల్ కాంట్రాక్ట్ పొందిన ఆటగాళ్లు: జేవియర్ బార్ట్‌లెట్, స్కాట్ బోలాండ్, అలెక్స్ కేరీ, పాట్ కమ్మిన్స్, బ్రెండన్ డాగెట్, నాథన్ ఎల్లిస్, కామెరాన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుషేన్, నాథన్ లియోన్, మిచెల్ మార్ష్, టాడ్ మర్ఫీ, మైఖేల్ నెసర్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, జేక్ వెదరాల్డ్, బ్యూ వెబ్‌స్టర్, ఆడమ్ జంపా.

## కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు భారీ జరిమానా..




ముల్లాన్‌పూర్,,మన గళం :పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ భారీ జరిమానా విధించింది. గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయడంలో విఫలమైనందుకు (స్లో ఓవర్ రేట్) ఈ చర్యలు తీసుకుంది. మ్యాచ్ రిఫరీ నివేదిక ప్రకారం, పంజాబ్ జట్టు నిర్ణీత సమయాన్ని దాటినట్లు నిర్ధారించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం, ఈ నిబంధన ఉల్లంఘనకు గాను శ్రేయస్ అయ్యర్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. ఈ సీజన్‌లో ఇది పంజాబ్ జట్టుకు తొలి తప్పు కావడంతో కేవలం కెప్టెన్‌పైనే చర్యలు తీసుకున్నారు. అయితే ఇదే తప్పు మళ్లీ పునరావృతమైతే జరిమానా రెట్టింపు అవుతుంది. జట్టులోని ఇతర ఆటగాళ్లపై కూడా పెనాల్టీలు విధించే అవకాశం ఉంది. మూడోసారి ఇదే తప్పు జరిగితే కెప్టెన్‌కు రూ. 30 లక్షల జరిమానాతో పాటు ఒక మ్యాచ్ నిషేధం కూడా విధించే అవకాశం ఉంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. గుజరాత్ బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (39), జోస్ బట్లర్ (38), గ్లెన్ ఫిలిప్స్ (25) రాణించారు. పంజాబ్ బౌలర్లలో విజయకుమార్ వైశాఖ్ మూడు వికెట్లు సాధించగా, చాహల్ రెండు వికెట్లు తీశాడు. మార్కో జాన్సెన్ ఒక వికెట్ పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో కూపర్ కానొల్లీ అద్భుతంగా రాణించి 72 నాటౌట్‌తో జట్టును విజయం దిశగా నడిపించాడు. దీంతో పంజాబ్ కింగ్స్ 19.1 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ మూడు వికెట్లు తీసుకోగా, కగిసో రబాడా, అశోక్ శర్మ, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ తలా ఒక వికెట్ సాధించారు.

## మా ఓటమికి కారణం అదే.. కెప్టెన్ గిల్




అహ్మదాబాద్,మన గళం :గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తమ ఓటమికి ప్రధాన కారణాన్ని వెల్లడించారు. పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో ఓడిపోయిన అనంతరం ఆయన జట్టు ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ పిచ్‌పై కనీసం 210-220 పరుగులు చేయాలి. కానీ మేము కేవలం 162 పరుగులకే పరిమితమయ్యాం. కనీసం 175 పరుగులైనా చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేది" అని గిల్ పేర్కొన్నారు. ఇన్నింగ్స్‌ను విశ్లేషిస్తూ, ఆఖరి ఓవర్లలో పరుగులు రాకపోవడం జట్టుకు పెద్ద దెబ్బగా మారిందని చెప్పారు. ఓపెనర్లు జోస్ బట్లర్ (38), గిల్ (39) మంచి ఆరంభం ఇచ్చినా, మిగతా బ్యాటర్లు దాన్ని భారీ స్కోర్‌గా మలచలేకపోయారని తెలిపారు. బంతి పాతబడే కొద్దీ షాట్లు ఆడటం కష్టమైందని, వరుస వికెట్లు కోల్పోవడం వల్ల స్కోరు నెమ్మదించిందని వివరించారు. మ్యాచ్ చివరి వరకు పోటీగా సాగినా, పంజాబ్ జట్టు 19.1 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. అయితే గిల్ తన బౌలర్లకు మద్దతుగా నిలిచారు. రెండో ఇన్నింగ్స్‌లో జల్లులు పడటం వల్ల బంతి తడిగా మారి బౌలింగ్ కష్టమైందని తెలిపారు. ప్రసిద్ధ్ కృష్ణ ను ఆలస్యంగా బౌలింగ్‌కు దింపారన్న విమర్శలపై స్పందిస్తూ, "అతను సరైన సమయంలోనే వచ్చాడు. వికెట్లు తీసి మమ్మల్ని 18వ ఓవర్ వరకు మ్యాచ్‌లో ఉంచాడు" అని గిల్ స్పష్టం చేశారు. ఓటమి మధ్యలోనూ యువ బౌలర్ అశోక్ శర్మ ప్రతిభను గిల్ ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. అతను జట్టుకు గొప్ప ఆస్తి అని, భవిష్యత్తులో మరింత రాణిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. జట్టు ఓడినా ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం తగ్గలేదని, రాబోయే మ్యాచ్‌ల్లో బలంగా తిరిగి వస్తామని గిల్ ధీమా వ్యక్తం చేశారు.

## అర్జున్ టెండూల్కర్ షాకింగ్ కామెంట్.. సచిన్ కాదు, యువరాజ్ నా ఫేవరెట్!




ముంబై, మన గళం : అర్జున్ టెండూల్కర్ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడైన అతడు, తన వ్యక్తిగత జీవితం, అలవాట్లు, స్నేహితుల గురించి ఓపెన్‌గా మాట్లాడాడు.ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న అర్జున్.. తన ప్రశాంతత రహస్యాన్ని చెప్పాడు. గోవాలోని తన ఇంట్లో ఉన్న పెంపుడు కుక్కలతో సమయం గడపడం వల్లే తాను రిలాక్స్‌గా ఉంటానని తెలిపాడు. అలాగే తనకు క్రికెటర్ స్నేహితులు చాలా తక్కువగా ఉన్నారని, ఎక్కువ మంది ఫ్రెండ్స్‌కు క్రికెట్‌తో సంబంధం లేదని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచాడు.సచిన్ కుమారుడిగా ఉండటంతో చిన్నప్పటి నుంచే భారీ అంచనాలు, విమర్శలు ఎదుర్కొంటున్నానని అర్జున్ తెలిపాడు. అయినప్పటికీ ట్రోలింగ్‌పై భయం లేదని, వాటిని పట్టించుకోనని స్పష్టం చేశాడు. ఈ ఇంటర్వ్యూలో ముఖ్యంగా అందరి దృష్టిని ఆకర్షించిన విషయం అతని ఫేవరెట్ క్రికెటర్ ఎంపిక. తన తండ్రి సచిన్ కాకుండా తాను ఎక్కువగా అభిమానించే ఆటగాడు యువరాజ్ సింగ్ అని అర్జున్ వెల్లడించాడు. అతని ఆటతీరు, మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు తనను బాగా ఆకట్టుకున్నాయని తెలిపాడు. ప్రస్తుతం ఐపీఎల్ 2026 సీజన్ కోసం ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు మారిన అర్జున్.. కొత్త అవకాశాల కోసం సిద్ధమవుతున్నాడు. అక్కడ కూడా స్టార్ బౌలర్లతో పోటీ ఉన్నప్పటికీ, ఆల్‌రౌండర్‌గా తన ప్రతిభను నిరూపించుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## స్టీవ్ స్మిత్‌కు జాక్‌పాట్.. ఒక్కరోజే రూ.13 కోట్లకు పైగా లాభం!



ఆస్ట్రేలియా, మన గళం : ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ స్టీవ్ స్మిత్ మైదానంలోనే కాదు, వ్యాపార రంగంలోనూ తన ప్రతిభను చాటుతున్నాడు. తాజాగా ఆయన పెట్టుబడులు భారీ లాభాలను తెచ్చిపెట్టాయి. ఆన్‌లైన్ ఫర్నిచర్ సంస్థ కోలా స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడంతో, స్మిత్ సంపద ఒక్కరోజులోనే భారీగా పెరిగింది. కంపెనీ షేర్ విలువ పెరగడంతో ఆయనకు సుమారు 1.4 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.13 కోట్లకు పైగా) లాభం వచ్చింది. వివరాల్లోకి వెళితే.. స్మిత్ 2015లో ఈ కంపెనీలో 1 లక్ష డాలర్ల పెట్టుబడి పెట్టి 10 శాతం వాటాను కొనుగోలు చేశాడు. ప్రస్తుతం ఆయన వాటా 3.9 శాతంగా ఉంది. కంపెనీ లిస్టింగ్ సమయంలో ఆయన వాటా విలువ 11.9 మిలియన్ డాలర్లు ఉండగా, ట్రేడింగ్ ముగిసే సరికి అది 13.2 మిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఒక్కరోజులోనే కోట్ల రూపాయల లాభం అందుకున్నాడు. ఇక స్మిత్ పెట్టుబడులు పెట్టడం కొత్తేమీ కాదు. డిజిటల్ కరెన్సీ, విలువైన లోహాల్లో పెట్టుబడులు పెట్టే బాంబూ యాప్‌కు ఆయన బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. అలాగే 'ఓట్ మిల్క్ గుడ్‌నెస్' వంటి సంస్థల్లో సహ వ్యవస్థాపకుడిగా, 'స్నాపర్' అనే ఫోటోగ్రఫీ ప్లాట్‌ఫామ్‌లోనూ ముందుగానే పెట్టుబడులు పెట్టాడు. క్రికెట్ విషయానికొస్తే, క్రికెట్ ఆస్ట్రేలియా వచ్చే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీపై ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌లో జరగనున్న ఈ సిరీస్‌ను గెలవడం స్మిత్ సహా సీనియర్ ఆటగాళ్లకు చాలా కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో ఆటగాళ్లను ఫిట్‌గా ఉంచేందుకు కొన్ని ఐపీఎల్ మ్యాచ్‌లకు దూరంగా ఉంచినట్లు సమాచారం.

# భారత్-జింబాబ్వే మధ్య రెండు సిరీస్‌లు.. షెడ్యూల్ విడుదల



హరారే, మన గళం : టీమిండియా మరియు జింబాబ్వే మధ్య రెండు కీలక అంతర్జాతీయ సిరీస్‌లకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. ఈ ఏడాది జూలైలో భారత జట్టు జింబాబ్వేలో పర్యటించి మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుండగా, 2027 జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో వన్డే సిరీస్‌కు రానుంది. జింబాబ్వే క్రికెట్ బోర్డు జింబాబ్వే క్రికెట్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జూలై 23, 25, 26 తేదీల్లో మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లన్నీ హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా నిర్వహించనున్నారు. భారత కాలమానం ప్రకారం అన్ని మ్యాచ్‌లు సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్‌లో కూడా ఇరు జట్లు తలపడ్డాయి. చెన్నైలో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘన విజయం సాధించింది. అంతకుముందు 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత కూడా టీమిండియా జింబాబ్వేలో ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఆడి 4-1 తేడాతో గెలుపొందింది. ఈ సిరీస్‌పై జింబాబ్వే క్రికెట్ మేనేజింగ్ డైరెక్టర్ గివ్‌మోర్ మకోనీ మాట్లాడుతూ, భారత్‌తో మ్యాచ్‌లు ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తిని కలిగిస్తాయని తెలిపారు. ప్రపంచ ఛాంపియన్లతో సొంతగడ్డపై తలపడటం తమ ఆటగాళ్లకు గొప్ప అవకాశమని, ప్రపంచకప్‌లో చేసిన ప్రదర్శనను కొనసాగించాలనే లక్ష్యంతో ఈ సిరీస్‌కు సిద్ధమవుతున్నామని చెప్పారు. ఇక 2027 జనవరిలో జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌లో మూడు వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. అవి కోల్‌కతా (జనవరి 3), హైదరాబాద్ (జనవరి 6), ముంబై (జనవరి 9) నగరాల్లో నిర్వహించనున్నారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత జింబాబ్వే జట్టు భారత్‌లో ద్వైపాక్షిక సిరీస్ ఆడనుండటం విశేషంగా నిలిచింది. ఈ పర్యటనపై మకోనీ స్పందిస్తూ, రెండు దశాబ్దాల తర్వాత భారత్‌లో సిరీస్ ఆడటం చారిత్రాత్మక క్షణమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, తమ జట్టుకు విలువైన అనుభవాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.